# సైన్స్ అండ్ టెక్నాలజీ

## పర్యావరణ శాస్త్ర సంబంధ సమకాలీన అంశాలు

### ప్రపంచ అతిపెద్ద సముద్ర సురక్షిత ప్రదేశం

✪ అంటార్కిటికాలోని రాస్ సముద్రాన్ని (Ross Sea) ప్రపంచ అతిపెద్ద సముద్ర సురక్షిత ప్రదేశం (Marrine Protected Area) గా సీసీఏఎంఎల్ఆర్ ప్రకటించింది. ఆస్ట్రేలియాలోని హోబర్ట్‌లో జరిగిన సదస్సులో రాస్ సముద్రం ఆదిమమైన ఆవరణ వ్యవస్థను కాపాడుతుందని కూడా CCAMLR (Commission for the Conservation of Antarctic Marine Living Resources) ప్రకటించింది.

### కొత్త చెదపురుగులు

కేరళ రాష్ట్రంలోని మలబార్ వన్య ప్రాణి సంరక్షణా కేంద్రంలో 'గ్లిప్టోటెర్మెస్ చిర్‌హరిత్' (Glyptotermes Chiraharitae) అనే కొత్త చెద పురుగుల జాతిని శాస్త్రవేత్తలు కనుక్కున్నారు.

★ పశ్చిమ కనుమల్లోని ఉష్ణమండల సతతహరితారణ్యాల ఆధారంగా ఈ కొత్త జాతికి చిర్‌హరిత్ అని పేరుపెట్టారు.

### ఎలక్ట్రిక్ బస్

మన దేశంలో మొదటిసారిగా వందశాతం దేశీయ నైపుణ్యంతో ఎలక్ట్రిక్ బస్‌ను అశోక్ లేలాండ్ (Ashok Leyland) కంపెనీ ఆవిష్కరించింది. ఈ ఎలక్ట్రిక్ బస్ వల్ల ఉద్గారాలు వెలువడవు. ఇది కాలుష్యరహితం, పర్యావరణానికి సురక్షితమైంది.

### బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా

బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (BSI) ఇటీవల విడుదల చేసిన ఒక ప్రచురణ ఆధారంగా మన దేశంలో తమిళనాడు రాష్ట్రంలో అత్యంత ఎక్కువ సంఖ్యలో పుష్పించే మొక్కలు స్థానీయ జాతులుగా ఉన్నట్లు గుర్తించారు.

★ ప్రతి నాలుగు జాతుల్లో ఒకటి మన దేశానికి చెందిన స్థానీయ జాతిగా (Endemic Species) ఈ ప్రచురణలో పేర్కొన్నారు.

★ దేశంలో గుర్తించిన మొత్తం పుష్పించే మొక్కలు 18,259 కాగా, వీటిలో (సుమారు 23%) 4,303 జాతులు మన దేశానికి స్థానీయతను ప్రదర్శిస్తున్నాయి. ఈ స్థానీయ జాతులు అధికంగా ఉన్న ఇతర రాష్ట్రాలు - కేరళ, మహారాష్ట్ర.

### ప్రపంచ స్థిరమైన అభివృద్ధి సదస్సు

ప్రపంచ స్థిరమైన అభివృద్ధి సదస్సు (WSDS - World Sustainable Development Summit) తొలివిడత సమావేశాలను రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ న్యూదిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభించారు.

★ ఈ సమావేశాలను TERI (The Energy and Resources Institute) సంస్థ "ప్రజలు, గ్రహం, పురోగతి" (People, Planet and Progress) అనే ముఖ్య ఉద్దేశంతో నిర్వహించింది.

### మాంట్రియల్ ప్రోటోకాల్ సదస్సు

కిగాలిలో జరిగిన 28 వ మాంట్రియల్ ప్రోటోకాల్ సర్వసభ్య సమావేశంలో భారతదేశం 2030 నాటికి హరిత గృహ ప్రభావ కారకమైన వాయువు HFC - 23 (Hydrofluoro Carbon-23) ని సంపూర్ణంగా తొలగిస్తామని ప్రకటించింది.

★ HFC - 23 అనేది HCFC - 22 (Hydrochlorofluro Carbon - 22) గా పిలుస్తున్న పారిశ్రామిక శీతలీకరణ పదార్థానికి చెందిన ఉప ఉత్పన్నం. దీని హరిత గృహ ప్రభావం కార్బన్ డై ఆక్సైడ్ కంటే సుమారు 14,800 రెట్లు అధికంగా ఉంటుంది.

★ మాంట్రియల్ ప్రోటోకాల్‌ను అధికారికంగా ఇప్పటి వరకు 197 దేశాలు ఆమోదించాయి.

★ ఓజోన్ విచ్ఛిన్నకర పదార్థాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించే విధంగా విజయవంతమైన అంతర్జాతీయ ఒప్పందంగా ఇది పేరు గాంచింది.

★ 1987 ఆగస్టు 26 న ఈ ప్రోటోకాల్‌ను ఆమోదించారు. దీన్ని సుమారు ఎనిమిదిసార్లు సవరించారు.

## అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవం

అంతర్జాతీయ గ్రామీణ మహిళా దినోత్సవాన్ని (The International Day of Rural Women) ఏటా అక్టోబరు 15 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారు.

★ దేశీయ గ్రామీణ మహిళల పురోభివృద్ధి, వ్యవసాయంలో మెరుగుదల, పేదరిక నిర్మూలన లాంటివాటిలో మహిళా ప్రాబల్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం.

★ ఐక్య రాజ్య సమితి సాధారణ అసెంబ్లీ సూచనల మేరకు 2008 అక్టోబరు 15 నుంచి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

★ 2016 లో 'వాతావరణం మారుతోంది. ఆహారం, వ్యవసాయం కూడా మారాలి' ("Climate is changing, food and agriculture must too") అనే నినాదంతో ఈ దినోత్సవాన్ని నిర్వహించారు.

## ప్రపంచ ఆహార దినోత్సవం

**1945** లో స్థాపితమైన ఆహార, వ్యవసాయ సంస్థ (Food and Agriculture Organisation of United Nations) స్థాపన గుర్తుగా అక్టోబరు 16 న ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పాటిస్తున్నారు.

★ మొదటి సారిగా ప్రపంచ ఆహార దినోత్సవాన్ని (World Food Day) 1981 లో జరిపారు. ఎఫ్ఏవోలో మొత్తం 194 దేశాలు సభ్యత్వం కలిగి ఉన్నాయి. దీని ప్రధాన కార్యాలయం ఇటలీలోని రోమ్‌లో ఉంది.

## లివింగ్ ప్లానెట్ రిపోర్ట్

లివింగ్ ప్లానెట్ రిపోర్ట్ ప్రకారం ప్రపంచ వన్యప్రాణి జనాభా సుమారు 58% పడిపోయింది. ఇది ఇలాగే కొనసాగితే 2020 కి సుమారు మూడింట రెండొంతుల వన్యప్రాణులు అంతరించిపోతాయని ఈ నివేదిక పేర్కొంది.

★ ZSL (Zoological Society of London), WWF (World Wildlife Fund) సంయుక్తంగా లివింగ్ ప్లానెట్ రిపోర్ట్‌ను రెండేళ్లకు ఒకసారి ప్రకటిస్తాయి.

## డబ్ల్యూఎంఓ

డబ్ల్యూఎంఓ - WMO (World Meteorological Organistaion) వార్షిక హరిత గృహవాయువు బులిటెన్ నివేదిక ప్రకారం ప్రపంచ సరాసరి ($CO_2$) కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలు రికార్డ్ స్థాయిలో నమోదయ్యాయి.

★ 2015 లో ఈ సరాసరి విలువ 400 PPM (Sants per mitionr) గా నమోదయ్యింది. డబ్ల్యూఎంవోను 1873 లో స్థాపించారు.

★ ఐఎంవో - IMO (International Meterological Orgamization) నుంచి 1950 లో ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థగా ఆవిర్భవించింది. 191 సభ్యదేశాలున్న డబ్ల్యూఎంవో ప్రధాన కేంద్రం స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఉంది.

## నేషనల్ మిషన్ ఆన్ బయోఎకానమీ

✪ మేఘాలయ రాష్ట్రంలోని షిల్లాంగ్‌లో 'నేషనల్ మిషన్ ఆన్ బయోఎకానమీ'ని IBSD (Institute of Bioresources and Sustainable Development) సంస్థ ప్రారంభించింది. ఈ మిషన్ జీవ వనరులను ఉపయోగిస్తూ, గ్రామీణ ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి సహాయపడుతుంది.

## కొత్త పైకా జాతి

శాస్త్రవేత్తలు 'ఒకొటోనా సికిమేరియా' (Ochotona Sikimaria) అనే ఒక కొత్త పైకా జాతిని (Pika Species) సిక్కింలోని హిమాలయాల పరిసర ప్రాంతాల్లో కనుక్కున్నారు.

★ ఇది చెవులపిల్లి, కుందేలు కుటుంబానికి చెందిన జీవిగా కనిపిస్తుంది.

★ ఇవి ఆవరణ వ్యవస్థలో ప్రధాన జాతులుగా (Key Stone Species) , పర్యావరణ సాంకేతిక నిపుణులు (Ecosystem Engineers) గా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించాయని శాస్త్రవేత్తల భావన.

## హెరిటేజ్ హీరోస్ అవార్డు

అస్సోం రాష్ట్రానికి చెందిన పర్యావరణవేత్త బిబూటి లకార్‌కు ప్రతిష్ఠాత్మక హెరిటేజ్ హీరోస్ అవార్డు లభించింది.

★ ఈ అవార్డును IUCN (International Union for Conservation of Nature) ప్రదానం చేస్తుంది. ఈ అవార్డు అందుకున్న మొదటి ఆసియా దేశస్థుడిగా బిబూటి రికార్డు సృష్టించారు.

★ రెండు దశాబ్దాలుగా గడ్డి భూములను, మనాస్ నేషనల్ పార్కు ప్రాంతంలో ఉండే జీవ సంపదను రక్షిస్తున్నందుకు ఆయనకీ అవార్డు దక్కింది.

★ 2016 సంవత్సరానికి ఈ అవార్డు కోసం ప్రపంచవ్యాప్తంగా అయిదుగురు జీవ సంరక్షణవేత్తలు పోటీపడ్డారు.

## అంతర్జాతీయ పులుల దినోత్సవం

పులుల సంరక్షణపై సరైన అవగాహన కల్పించే విధంగా ఏటా జులై 29 న ప్రపంచ పులుల/ గ్లోబల్ టైగర్ దినోత్సవం (International Tiger Day or Global Tiger Day) జరుపుతున్నారు.

★ సెయింట్ పీటర్స్ బర్గ్ పులుల సదస్సు (St. Petersburg Tiger Summit) లో 2022 నాటికి పులుల జనాభాను రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో 2010 నుంచి ప్రపంచ పులుల దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రతిపాదించారు.

## ఓజోన్ సంరక్షణా దినోత్సవం

ప్రతి సంవత్సరం సెప్టెంబరు 16 న అంతర్జాతీయ ఓజోన్ పొర సంరక్షణా దినోత్సవాన్ని (International Day for the Preservation of the Ozone Layer) ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

★ 1987 సెప్టెంబరు 16 న ఓజోన్ పొరకు హాని కలిగించే పదార్థాల వినియోగంపై ఆంక్షలు విధిస్తూ మాంట్రియల్ ప్రోటోకాల్‌ను రూపొందించారు. దీనికి గుర్తుగా సెప్టెంబరు 16 న అంతర్జాతీయ ఓజోన్ పొర సంరక్షణా దినోత్సవాన్ని పాటిస్తున్నారు.

★ ఐక్య రాజ్య సమితి సాధారణ సభ (United Nations General Assembly) 1994 డిసెంబరు 19 న దీనికి సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించింది.

## మాదిరి ప్రశ్నలు

**1.** అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడు జరుపుకుంటారు?

ఎ) జూన్ 29 బి) జులై 29 సి) జూన్ 19 డి) జులై 19

**2.** మన దేశంలో పులులకు సంబంధించిన సంరక్షణ, జనాభాకు సంబంధించిన అతిపెద్ద డేటాబేస్ ఉన్న సంస్థ ఏది?

ఎ) వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (WLI)

బి) నేషనల్ టైగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (NTII)

సి) వరల్డ్‌వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (WWF)

డి) జాగ్రఫిక్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం (GIS)

**3.** వన్యప్రాణి సంరక్షణ చట్టం (1972) ప్రకారం దానిలో ఎన్ని వర్గీకరణ వర్గాలు (Taxa) నమోదయ్యాయి.

ఎ) 9009 బి) 10000 సి) 909 డి) 190

**4.** BRICS దేశాల మినిస్టర్స్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సదస్సు ఇటీవల ఎక్కడ జరిగింది?

ఎ) ఉదయ్‌పూర్ బి) ఉదంపూర్ సి) ఆలంపూర్ డి) పురానాపూర్

**5.** బిబూటి లకార్‌కు 2016 సంవత్సరానికి లభించిన అవార్డు ఏది?

ఎ) హెరిటేజ్ మాన్యుమెంటర్ అవార్డు బి) హెరిటేజ్ ప్రొటెక్టర్ అవార్డు

సి) ఇకలాజికల్ హీరోస్ అవార్డు డి) హెరిటేజ్ హీరోస్ అవార్డు

**6.** భారతదేశ జాతీయ జల జంతువు ఏది?

ఎ) గంగానది డాల్ఫిన్ బి) గంగానది మొసలి సి) ఇండియన్ షార్క్ డి) ఇండియన్ మసెల్

**7.** మనదేశంలో బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా (BSI) నిర్వహించిన సర్వే ఆధారంగా అత్యధిక స్థానీయ పుష్పించే మొక్కలు ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు సి) కేరళ డి) మహారాష్ట్ర

**8.** నేషనల్ మిషన్ ఆన్ బయో ఎకానమీని ఇటీవల ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?

ఎ) మేఘాలయ బి) అసోం సి) కేరళ డి) త్రిపుర

**9.** ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏ రోజున జరుపుకుంటారు?

ఎ) అక్టోబరు 16 బి) నవంబరు 16 సి) సెప్టెంబరు 16 డి) నవంబరు 24

**10.** మనదేశంలో మొదటి గ్రీన్ రైల్ కారిడార్ ఏది?

ఎ) ఓకా - కనాలుస్ మార్గం

బి) పోర్‌బందర్ - వాన్స్ జాలియా మార్గం

సి) రామేశ్వరం - కన్యాకుమారి మార్గం

డి) రామేశ్వరం - మనమదురై మార్గం

**జవాబులు**

1-బి 2-ఎ 3-సి 4-ఎ 5-డి 6-ఎ 7-బి 8-ఎ 9-ఎ 10-డి.

రచయిత: ***కొర్లాం సాయివెంకటేష్***

www.eenadupratibha.net
www.eenadupratibha.net